## క్లుప్తంగా

### లింగన్నపేటలో పాదుక పూజ మహోత్సవాలు



హరీశ్‌రావుకు ఆహ్వాన పత్రం అందిస్తున్న రాధాకృష్ణశర్మ

**గంభీరావుపేట:** సువర్ణ భారతి మహోత్సవాల్లో భాగంగా దక్షిణామ్నాయ శృంగేరి శారదా పీఠాధీశ్వరులు, జగద్గురువులు శ్రీభారతీతీర్థ మహాస్వామివారి పాదుక పూజ లింగన్నపేటలోని హరిహర దేవాలయంలో ఆదివారం నిర్వహించనున్నారు. ఉదయం పాదుక ఊరేగింపు, రాత్రి పాదుక పూజ కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు నిర్వాహకుడు రాధాకృష్ణశర్మ తెలిపారు. ఉత్సవాల్లో పాల్గొనాలని పలువురు ప్రజాప్రతినిధులు, అధికారులు, నాయకులను ఆహ్వానిస్తున్నట్లు చెప్పారు. మాజీ మంత్రి హరీశ్‌రావుకు ఆహ్వాన పత్రం అందించారు.

### నేటి నుంచి ఉత్సవాలు

**బోయినపల్లి:** శ్రీరాజరాజేశ్వర(మధ్య మానేరు) ప్రాజెక్టు బ్యాక్ వాటర్‌లో వరదవెల్లి గుట్టపై ఏటా దత్త జయంతి ఉత్సవాలు ఘనంగా జరుగుతాయి. ఈనెల 14 నుంచి 16 వరకు ఉత్సవాలు నిర్వహించేందుకు భక్తులు ఏర్పాట్లు చేస్తున్నారు. ఉమ్మడి జిల్లా నుంచే కాకుండా హైదరాబాద్, మహారాష్ట్ర తదితర ప్రాంతాల నుంచి పెద్దమొత్తంలో భక్తులు వస్తారు.

### నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

**వీర్నపల్లి:** అడవిపదిర 33/11 సబ్ స్టేషన్‌లో మరమ్మతు కారణంగా అడవిపదిర, రంగంపేట, లాల్‌సింగ్‌తండా గ్రామాలకు శనివారం విద్యుత్ సరఫరాలో అంతరాయముంటుందని వీర్నపల్లి సెస్ ఏఈ రమేశ్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు ఉండదన్నారు.

### ఇసుక ట్రాక్టర్ పట్టివేత

**గంభీరావుపేట:** నర్మాల గ్రామ శివారులో ఎలాంటి అనుమతి పత్రాలు లేకుండా అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్న ట్రాక్టర్‌ను పట్టుకున్నట్లు ఎస్సై శ్రీకాంత్ తెలిపారు. నర్మాలకు చెందిన ఇద్దరు వ్యక్తులను అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్లు చెప్పారు.

### శిలాఫలకం ధ్వంసం చేసినవారిని శిక్షించాలి

**ఎల్లారెడ్డిపేట:** గంభీరావుపేట మండలం గోరింట్యాల గ్రామ సమీపంలో శిలాఫలకం ధ్వంసం చేసిన నిందితులను కఠినంగా శిక్షించాలని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు దొమ్మాటి నర్సయ్య డిమాండ్ చేశారు. ఎల్లారెడ్డిపేటలో శుక్రవారం మాట్లాడుతూ.. నవంబర్ 30న గోరింటాల శివారులో రూ.65లక్షలతో పనులకు ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ శంకుస్థాపన చేశారన్నారు. గిట్టని వ్యక్తులు ఈ శిలాఫలకాన్ని ధ్వంసం చేశారని అన్నారు.

### ఇంగ్లిష్ టీచర్‌ను కేటాయించండి

**ఎల్లారెడ్డిపేట:** నారాయణపూర్ గ్రామంలోని హైస్కూల్‌లో ఖాళీ అయిన ఇంగ్లిష్ టీచర్ పోస్టును భర్తీ చేయాలని ఏబీవీపీ నాయకులు డీఈవో జగన్‌మోహన్‌రెడ్డిని కోరారు. బొమ్మడి స్వామి, మారవేని రంజిత్ తదితరులు పాల్గొన్నారు.

### ఉపాధ్యాయులకు సన్మానం



ఉపాధ్యాయులను సన్మానిస్తున్న మాజీ సర్పంచ్ పర్శయ్య తదితరులు

**కోనరావుపేట:** గొల్లపల్లి(వట్టిమల్ల) ప్రాథమిక పాఠశాలలో పని చేసి బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులు గొంటి రవీందర్, కవిత, కడప వెంకటేశంలను మాజీ సర్పంచ్ గోవు పర్శయ్య, ఎంఈవో మురళీనాయక్ తదితరులు ఘనంగా సన్మానించారు. తిరుపతిరావు, మంగళ, సుంక భూమయ్య, మహేందర్, వంకాయల రమేశ్, ముచ్చర్ల లింగయ్య, షీల తదితరులు పాల్గొన్నారు.

### సీసీ కెమెరాల ఏర్పాటుకు సహకరించాలి



**ముస్తాబాద్:** మండలంలోని ప్రభుత్వ పాఠశాలల్లో సీసీ కెమెరాల ఏర్పాటుకు దాతలు ముందుకు రావాలని ఎస్సై గణేశ్ కోరారు. పోలీస్ స్టేషన్‌లో విలేకరులతో శుక్రవారం ఎస్సై మాట్లాడారు. కొద్ది రోజులుగా ప్రభుత్వ పాఠశాలలే లక్ష్యంగా ఆకతాయిలు దాడులు చేస్తున్నారన్నారు. యువత మద్యం, మత్తు పదార్థాలకు బానిస కావద్దని సూచించారు.

## కల్లు తాగిన కోతి



**కోనరావుపేట:** గ్రామాల్లో కల్లు తాగిన కోతిలా వ్యవహరిస్తున్నారని అంటుంటారు. మామిడిపల్లిలో ఓ కోతి కల్లు తాగింది. మామిడిపల్లి శ్రీసీతారామచంద్రస్వామి ఆలయ పరిసరాల్లో ఓ గ్లాస్‌లో పోసిన కల్లును కోతి వచ్చి తాగడంతో అందరూ ఆశ్చర్యంగా చూశారు.

## నాలుగు వార్డుల్లో నీటికి గోస



కాలిపోయిన బోరు మోటారు

**ముస్తాబాద్:** ముస్తాబాద్ ఒకటి, ఐదు, ఆరు, పదకొండో వార్డుల్లో వారం రోజులుగా నీటి ఎద్దడి నెలకొందని కాలనీవాసులు తెలిపారు. ఈ వార్డులకు నీటిని సరఫరా చేసే బోరు మోటారు కాలిపోయిందని, దీనిపై అధికారులకు ఫిర్యాదు చేశామన్నారు. వారం రోజులుగా మరమ్మతు చేస్తామని దాటవేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మిషన్ భగీరథ నీరు కూడా రావడం లేదని, ఇప్పుడు బోరు మోటారు కాలిపోయినా బాగు చేసేవారు లేరని దొరగొల్ల బాలయ్య వాపోయారు.

## పోలింగ్ కేంద్రాలు పరిశీలన




**గంభీరావుపేట:** త్వరలో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో గంభీరావుపేట మేజర్ గ్రామ పంచాయతీ పరిధిలో ఏర్పాటు చేయనున్న పోలింగ్ కేంద్రాలను శుక్రవారం అధికారులు సందర్శించారు. కేంద్రాల్లో కల్పించాల్సిన సౌకర్యాలు, ఓటర్ల సంఖ్య తదితర అంశాలను ఎంపీడీవో రాజేందర్, ఎంపీవో రాజేశ్వర్ పరిశీలించారు.

## సమస్యలు పరిష్కరించాలి



వినతిపత్రం ఇస్తున్న సీఐటీయూ నాయకులు

**సిరిసిల్లటౌన్:** జీపీ కార్మికుల వేతనాలు పెంచాలని సీఐటీయూ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు మల్యాల నర్సయ్య, అన్నల్‌దాస్ గణేశ్ డిమాండ్ చేశారు. కార్మికుల సమస్యలపై శుక్రవారం సిరిసిల్ల డీపీవో కార్యాలయంలో వినతిపత్రం అందించి మాట్లాడారు. ఐదు సంవత్సరాలుగా గ్రామ పంచాయతీ కార్మికులను మల్టీపర్పస్ పేరుతో గత ప్రభుత్వం అనేక ఇబ్బందులకు గురి చేసిందని ఆరోపించారు. ఈనెల 17న ఇందిరా పార్క్ వద్ద పెద్దఎత్తున ఆందోళన నిర్వహించాలని రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా జిల్లాలోని అన్ని మండలాల నుంచి పెద్దఎత్తున కార్మికులు హైదరాబాద్‌కు తరలిరావాలని పిలుపునిచ్చారు. నాయకులు ఏగమంటి ఎల్లారెడ్డి, కోడం రమణ, సహాయ కార్యదర్శి ఎలిగేటి రాజశేఖర్, ఇల్లంతకుంట మండల అధ్యక్షుడు వర్కోలు మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## పాత్రికేయుడికి ప్రభుత్వ విప్ పరామర్శ



పరామర్శిస్తున్న ఆది శ్రీనివాస్

**కోనరావుపేట:** బావుసాయిపేటలో 'సాక్షి' సిరిసిల్ల ఆర్సీ ఇన్‌చార్జి వూరడి మల్లికార్జున్‌ను ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ శుక్రవారం పరామర్శించారు. మల్లికార్జున్ తల్లి వూరడి రామవ్వ గురువారం మృతిచెందగా.. శుక్రవారం బావుసాయిపేటలో అంత్యక్రియలు నిర్వహించారు. కిసాన్‌సెల్ జిల్లా అధ్యక్షుడు కేతిరెడ్డి జగన్మోహన్‌రెడ్డి, ఏఎంసీ చైర్మన్ కచ్చకాయల ఎల్లయ్య, కాంగ్రెస్ మండలాధ్యక్షుడు షేక్ ఫిరోజ్‌పాషా, నాయకులు బైరగోని నందూగౌడ్ తదితరులున్నారు. అంత్యక్రియల్లో బీఆర్‌ఎస్ నాయకుడు ఏనుగు మనోహర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఎరువులు అందుబాటులో ఉంచాలి



డీలర్లతో మాట్లాడుతున్న వ్యవసాయ అధికారి జయ

**వీర్నపల్లి:** రైతులకు సరిపడా ఎరువులు అందుబాటులో ఉంచాలని మండల వ్యవసాయ అధికారి జయ అన్నారు. మండల కేంద్రంలోని రైతు వేదికలో శుక్రవారం ఎరువుల డీలర్లతో సమావేశం నిర్వహించారు. రైతులకు ఏమైనా సమస్యలుంటే తమ దష్టికి తీసుకురావాలన్నారు.

**వేములవాడరూరల్:** రైతులకు నాణ్యమైన ఎరువులను అందించాలని వ్యవసాయ అధికారి వినీత ఫర్టిలైజర్ డీలర్లకు సూచించారు. మర్రిపల్లి రైతు వేదికలో శుక్రవారం డీలర్ల సమావేశం నిర్వహించారు.

**గంభీరావుపేట:** రైతులకు డీలర్లు నాణ్యమైన విత్తనాలు అందించాలని, రైతులు గుర్తింపు ఉన్న దుకాణాల్లోనే విత్తనాలు, మందులు, ఎరువులు కొనుగోలు చేయాలని మండల వ్యవసాయాధికారి సలావుద్దీన్ సూచించారు. గంభీరావుపేట రైతు వేదికలో శుక్రవారం ఫర్టిలైజర్ డీలర్లతో సమావేశం నిర్వహించారు.

## తంగళ్లపల్లిలో శిక్షణ తరగతులు



**తంగళ్లపల్లి:** మండల ప్రజాపరిషత్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో శుక్రవారం తంగళ్లపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మెడికల్ అధికారి స్నేహ ఆధ్వర్యంలో మండలస్థాయి టీబీ చాంపియన్ శిక్షణ తరగతులు నిర్వహించారు. ఒక్కో హెల్త్ సబ్ సెంటర్‌కు ఇద్దరు చొప్పున మొత్తం 22 మందిని టీబీ చాంపియన్లుగా ఎంపిక చేశారు. డాక్టర్ స్నేహ మాట్లాడుతూ.. టీబీ చాంపియన్ అంటే టీబీ వ్యాధి చికిత్స తీసుకొని పూర్తిగా కోలుకున్నవారని తెలిపారు. డిప్యూటీ డీఎంహెచ్‌వో రాజగోపాల్, నేరెళ్ల మెడికల్ అధికారి రేఖ, చీర్లవంచ మెడికల్ అధికారి రామకృష్ణ, జిల్లా ఇంప్లిమెంటేషన్ లీడ్ వాసవాచారి, శ్రీనివాస్, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

### మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి



విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న విష్ణుప్రసాద్

**ఎల్లారెడ్డిపేట:** దేశ భవిష్యత్తు, అభివృద్ధి యువతపై ఆధారపడి ఉందని, వారు మత్తు పదార్థాలకు దూరంగా ఉండి సమాజ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని స్టూడెంట్ కౌన్సిలర్ ఎస్.విష్ణుప్రసాద్ అన్నారు. మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో యాంటీ డ్రగ్స్‌పై శుక్రవారం విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ వాసరవేణి పర్శరాములు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

### అంకుషాపూర్‌లో పశు వైద్యశిబిరం



పరీక్షలు చేస్తున్న పశు వైద్యులు

**తంగళ్లపల్లి:** అంకుషాపూర్ గ్రామంలో శుక్రవారం జిల్లా పశు గణాభివృద్ధి సంస్థ ఈవో డాక్టర్ సత్యప్రసాద్‌రెడ్డి ఆధ్వర్యంలో ఉచిత పశు వైద్యశిబిరం నిర్వహించారు. 65 మంది రైతులకు చెందిన 90 పశువులకు వైద్య పరీక్షలు నిర్వహించి చికిత్స అందించారు. పశు వైద్య అధికారిణి డాక్టర్ మౌనిక మాట్లాడుతూ.. పాడి రైతులు గోపాలమిత్ర సేవలను వినియోగించుకోవాలన్నారు. గోపాలమిత్ర సూపర్‌వైజర్ రాములు, గోపాలమిత్రలు సతీశ్, సాగర్, సంతోష్, పాడి రైతులు పాల్గొన్నారు.

### పీఈటీల కార్యవర్గం



కార్యవర్గ సభ్యులు

**సిరిసిల్ల ఎడ్యుకేషన్:** తెలంగాణ ఫిజికల్ ఎడ్యుకేషన్ టీచర్స్ అసోసియేషన్ సిరిసిల్ల నూతన కార్యవర్గాన్ని పట్టణ మున్నూరు కాపు కల్యాణ మండపంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా దుప్పటి రవికుమార్, ప్రధాన కార్యదర్శిగా నాంపల్లి శ్రీనివాస్, కోశాధికారిగా తడకల శ్యాంసుందర్, ఉపాధ్యక్షులుగా ఎస్.రాజు, దాని నరేశ్, సంధ్యారాణి, జాయింట్ సెక్రటరీలుగా ఎ.రాజశేఖర్, కె.రజితరెడ్డి, జి.రాధారాణి, కార్యదర్శులుగా బి.పర్శరాములు, ఎల్.రమేశ్, ఎం.దీపరాణి, సభ్యులుగా కె.శ్రీనివాస్, ఎల్.విజయ, భానురేఖ, పి.సుజాత, దివ్య, పి.అనిత, వనిత, సునంద, స్రవంతి ఎన్నికయ్యారు.

### క్రమం తప్పకుండా కళాశాలకు పంపించాలి



మాట్లాడుతున్న ప్రిన్సిపాల్ శ్రీధర్

**గంభీరావుపేట:** హాజరు శాతం తక్కువగా ఉన్న విద్యార్థులను వారి తల్లిదండ్రులు ఇకనుంచి క్రమం తప్పకుండా కళాశాలకు పంపించాలని గంభీరావుపేట ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ శ్రీధర్ సూచించారు. కళాశాలలో శుక్రవారం విద్యార్థులు, తల్లిదండ్రులు, అధ్యాపకులతో సమావేశం నిర్వహించారు. అధ్యాపకులు వెంకన్న, శ్రీనివాస్, గజానంద్, లింగం, పాపారావు, కవిత, సంతోష, భానుప్రకాశ్, రాజు తదితరులు పాల్గొన్నారు.

### గుంత పూడ్చివేత

సాక్షి స్పందన

**ఎల్లారెడ్డిపేట:** ఎల్లారెడ్డిపేట మేజర్ గ్రామ పంచాయతీలోని గిద్దె చెరువు ప్రాంతానికి వెళ్లే దారిలో ప్రమాదకరంగా మారిన డ్రైనేజీ గుంతకు అధికారులు శుక్రవారం మరమ్మతు చేశారు. పొంచి ఉన్న ప్రమాదం అనే శీర్షికతో సాక్షిలో వచ్చిన కథనానికి ఎంపీడీవో సత్తయ్య, జీపీ అధికారులు స్పందించారు.

### విద్యార్థులకు అల్పాహారం



అల్పాహారం అందిస్తున్న శ్రీనివాస్, విజయరఘునందన్

**సిరిసిల్లకల్చరల్:** శివనగర్‌లోని ప్రభుత్వ జూనియర్ కళాశాల(కోఎడ్యుకేషన్) విద్యార్థులకు శుక్రవారం నుంచి అల్పాహార వితరణ ప్రారంభమైంది. రాబోయే మార్చిలో జరిగే వార్షిక పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించే దిశగా ప్రతి సాయంత్రం 5 నుంచి 7.30 గంటల వరకు ప్రత్యేక అధ్యయన తరగతులను ప్రిన్సిపాల్ విజయరఘునందన్ రూపొందించారు. స్టడీ అవర్స్ సమయంలో విద్యార్థుల ఆకలిని గుర్తించి స్వచ్ఛందంగా ముందుకొచ్చిన దాతల సహాయంతో అల్పాహార పంపిణీ చేపడుతున్నారు. శుక్రవారం జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి వై.శ్రీనివాస్ ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. కోనరావుపేట కళాశాల ప్రిన్సిపాల్ కేదారేశ్వర్, అధ్యాపకులు వివేకానంద్, శ్రీధర్, వెంకటేశం, శ్రీనివాసరావు, ఆంజనేయులు, సరోజన, వెంకటేశ్ పాల్గొన్నారు.

### ఫర్టిలైజర్ దుకాణం తనిఖీ



ధర్మారంలో తనిఖీ చేస్తున్న ఏవో సందీప్

**కోనరావుపేట:** ధర్మారంలో ఫర్టిలైజర్ దుకాణాన్ని మండల వ్యవసాయాధికారి సందీప్ తనిఖీ చేశారు. దుకాణంలోని రికార్డులను పరిశీలించారు. రైతులకు నాణ్యమైన ఎరువులు, మందులు విక్రయించాలన్నారు. నిర్వాహకుడు దేవేందర్ ఉన్నారు.

### రుణమాఫీ చేయడంలో విఫలం



మాట్లాడుతున్న శ్రీనివాస్

**చందుర్తి:** రైతులకు పూర్తిస్థాయిలో రుణమాఫీ చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు సిరికొండ శ్రీనివాస్ ఆరోపించారు. చందుర్తి సింగిల్‌విండో కార్యాలయం ఎదుట శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో మాట్లాడారు. రైతులు కుమ్మరి మల్లయ్య, నలుమాచు రవీందర్‌రెడ్డి, గడ్డం బాబు, జగన్ తదితరులున్నారు.

### ఎమ్మార్పీఎస్ సమావేశానికి రండి

**సిరిసిల్లకల్చరల్:** మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి అధ్యక్షుడు మంద కృష్ణ సారథ్యంలో ఈనెల 17న కరీంనగర్‌లో జరగనున్న సమావేశానికి సమితి క్షేత్రస్థాయి నేతలు భారీగా తరలిరావాలని ఎంఎస్‌పీ జిల్లా అధ్యక్షుడు ఖానాపురం లక్ష్మణ్‌మాదిగ పిలుపునిచ్చారు. శుక్రవారం సమితి మండల సంఘాల ముఖ్య నాయకులతో జరిగిన భేటీలో మాట్లాడారు. సమితి నూతన కమిటీల నిర్మాణంలో భాగంగా జిల్లా కోకన్వీనర్‌గా సావనపెల్లి రాకేశ్, దొబ్బల ఆనంద్‌ను నియమించినట్లు ప్రకటించారు.

## స్త్రీనిధి రుణాలను సద్వినియోగం చేసుకోవాలి



మహిళా సంఘాల సభ్యులతో మాట్లాడుతున్న ఏపీఎం

**ఎల్లారెడ్డిపేట:** ప్రభుత్వం అందిస్తున్న స్త్రీనిధి, బ్యాంక్ లింకేజీ రుణాలను మహిళలు సద్వినియోగం చేసుకొని ఆర్థికాభివృద్ధి సాధించాలని ఏపీఎం మల్లేశం అన్నారు. మండల కేంద్రంలోని గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ–కావేరి మండల సమాఖ్య కార్యాలయంలో శుక్రవారం మహిళలకు రుణాలపై అవగాహన కల్పించారు. ఏపీవో కొమురయ్య, సీసీలు, ఎంఎస్ ఏలు, అన్ని గ్రామాల మహిళా సంఘాల సభ్యులు పాల్గొన్నారు.



**రుద్రంగి:** మండల కేంద్రంలోని పల్లె దవాఖాన చుట్టూ ప్రహరీ లేక పశువులు, కోతులు, పాములు, తేళ్లు, విష పురుగులకు నిలయంగా మారిందని రోగులు, సిబ్బంది వాపోతున్నారు. ఆవులు, కోతులు, గొర్లు పల్లె దవాఖానకు వచ్చి రోగులతోపాటు సిబ్బందిని భయభ్రాంతులకు గురి చేస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మానసిక రోగి అర్ధ నగ్నంగా దవాఖాన ఎదుట ఉంటున్నాడన్నారు. బూతులు తిడుతున్నాడని వాపోతున్నారు.

**వాట్సాప్ చేయండి..**

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సాప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటినుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా ఫోన్ నంబర్లు: 9440243048, 9705346626

### మాజీ మంత్రుల అరెస్టు అప్రజాస్వామికం



మాట్లాడుతున్న రవిగౌడ్

**సిరిసిల్లటౌన్:** తాండూరు ఎస్సీ హాస్టల్ సందర్శనలో మాజీ మంత్రులు సబితా ఇంద్రారెడ్డి, సత్యవతి రాథోడ్ అరెస్టు అప్రజాస్వామికమని బీఆర్‌ఎస్‌వీ రాష్ట్ర నాయకుడు కంచర్ల రవిగౌడ్ విమర్శించారు. శుక్రవారం సిరిసిల్ల తెలంగాణ భవన్‌లో జరిగిన ప్రెస్ మీట్లో మాట్లాడారు. ఆడబిడ్డలని చూడకుండా ఇలా అక్రమ అరెస్టులు చేయడం శోచనీయమన్నారు. ఇది ముమ్మాటికి కాంగ్రెస్ ప్రభుత్వం కుట్రేనని అన్నారు. జిల్లా నాయకులు మట్టే శ్రీనివాస్, ముగ్దం అనిల్‌గౌడ్, నవీన్‌కుమార్, కొడం వెంకటేశ్, సామల శ్రీకాంత్, ఎండీ అక్రమ్, అస్లాం, వినయ్ తదితరులు పాల్గొన్నారు.

## సంస్థాగత ఎన్నికలు పూర్తి చేయాలి



మాట్లాడుతున్న బీజేపీ నాయకులు

**గంభీరావుపేట:** బీజేపీ శ్రేణులు సంస్థాగత ఎన్నికలను వీలైనంత త్వరగా పూర్తి చేయాలని రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు మట్ట వెంకటేశ్వర్‌రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి రెడ్డబోయిన గోపి అన్నారు. మండలస్థాయి నాయకులతో శుక్రవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఎన్నికల నిర్వహణకు సంబంధించి నాయకులకు దిశానిర్దేశం చేశారు. మండల శాఖ అధ్యక్షుడు గంట అశోక్, నాయకులు మల్లారెడ్డి, సంతోష్‌రెడ్డి, ప్రసాద్‌రెడ్డి, పత్తి స్వామి, రాజుగౌడ్, రమేశ్, రాజిరెడ్డి, సర్వోత్తం, నాగరాజు, రవీందర్, సత్యనారాయణ, నర్సింలు పాల్గొన్నారు.

### నీటి సరఫరాలో నిర్లక్ష్యం




మాట్లాడుతున్న శ్రీనివాస్

**సిరిసిల్లటౌన్:** జిల్లా కేంద్రంలో మున్సిపల్ ద్వారా రెండు రోజుల మంచినీటి సరఫరా బంద్ నేపథ్యంలో అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరించారని పౌర సంక్షేమ సమితి అధ్యక్షుడు బియ్యంకార్ శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం సమితి ఆధ్వర్యంలో నిరసన తెలిపి మాట్లాడారు. ప్రత్యామ్నాయంగా ట్యాంకర్ల ద్వారా తాగునీరు సరఫరా చేయలేదన్నారు. కుసుమ గణేశ్, చిప్ప దేవదాస్, వేముల పోశెట్టి, పాష పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పాలనలో పేదలకు సొంతిల్లు



మాట్లాడుతున్న యెల్ల బాల్‌రెడ్డి

**ముస్తాబాద్:** కాంగ్రెస్ ఎన్నికల్లో ఇచ్చిన ఆరు గ్యారంటీలను ఒక్కొక్కటిగా సీఎం రేవంత్‌రెడ్డి ప్రభుత్వం అమలు చేస్తోందని కాంగ్రెస్ మండల అధ్యక్షుడు యెల్ల బాల్‌రెడ్డి అన్నారు. ప్రజాపాలనలో ఇందిరమ్మ ఇళ్ల కోసం వచ్చిన దరఖాస్తులపై అధికారులు సర్వే ప్రారంభించారు. పేదల సొంతింటి కలను కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రమే అమలు చేస్తోందన్నారు. ఈవో రమేశ్, కాంగ్రెస్ పట్టణాధ్యక్షుడు గజ్జెల రాజు, దీటి నర్సింలు, విజయ్‌రెడ్డి, భాను, ప్రశాంత్, నరేశ్, మహేందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.